

హజ్ యాత్రలో భాగంగా పలు పుణ్యక్షేత్రాలు దర్శించుకున్న 50 మంది యాత్రికులు హైదరాబాద్ (శంషాబాద్)ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. ఎయిర్‌పోర్టులో వారికి కుటుంబసభ్యులు ఘనస్వాగతం పలికారు. - శంషాబాద్ రూరల్, ఆగస్టు 13

వాయనాడ్‌కు స్నేహ గ్రూపు విరాళం

సిటీబ్యూరో, ఆగస్టు 13(నమస్తే తెలంగాణ): వాయనాడు బాధితుల సహాయార్థం తెలంగాణకు చెందిన స్నేహ గ్రూపు సంస్థ రూ.25 లక్షలు విరాళంగా ప్రకటించింది. ఆ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డి.రాంరెడ్డి కేరళ చీఫ్ మినిస్టర్ రిలీఫ్ ఫండ్‌కు తమ స్నేహ ఫౌండేషన్ ద్వారా రూ.25 లక్షలను అందజేశారు.

బాలికను గర్భవతిని చేసి.. ఆపై అబార్షన్..

శంషాబాద్ రూరల్, ఆగస్టు 13: ఓ బాలికను కామాంధుడు గర్భవతిని చేసి, బెదిరించి అబార్షన్ చేయించాడు. శంషాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈ ఘటన జరిగింది. ఇన్‌స్పెక్టర్ నరేందర్ రెడ్డి కథనం ప్రకారం.. శంషాబాద్‌లోని ఎర్రకుంట తండాకు చెందిన ఓ గిరిజన బాలిక తరచూ తల్లితో కలిసి పొలానికి వచ్చేది. బాలికపై కన్నేసిన జూకల్‌కు చెందిన ఓ కామాంధుడు మాయమాటలు చెప్పి లోబర్చుకున్నాడు. బాలిక గర్భం దాల్చడంతో బెదిరించి బలవంతంగా ఓ ప్రైవేట్ దవాఖానలో అబార్షన్ చేయించాడు. ఆలస్యంగా తెలుసుకున్న తల్లి పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఎంజీబీఎస్‌లో ఆకస్మిక తనిఖీలు

ఈస్ట్‌జోన్ డీసీపీ డాక్టర్ బాలస్వామి

సుల్తాన్‌బజార్, ఆగస్టు 13: దేశ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపడుతున్నట్టు ఈస్ట్‌జోన్ డీసీపీ డాక్టర్ బి.బాలస్వామి తెలిపారు. మంగళవారం నగరంలోని అన్ని చోట్ల నిర్వహించిన సర్‌ప్రైజ్ చెకింగ్‌లో భాగంగా మహాత్మా గాంధీ బస్ స్టేషన్‌లో కూడా ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా డీసీపీ బాలస్వామి, అడిషనల్ డీసీపీ నర్సయ్య, సుల్తాన్‌బజార్ డివిజన్ ఏసీపీ శంకర్, అఫ్జల్‌గంజ్ ఇన్‌స్పెక్టర్ లింగేశ్వర్ రావు, టీజీఆర్‌టీసీ డిప్యూటీ ఆర్‌ఎం బి.రాజు, సీఆర్‌ఎం శ్రీనివాస్, అఫ్జల్‌గంజ్ సీఐ జగదీశ్, డాగ్ స్క్వాడ్ సిబ్బంది మహేశ్, దుర్గేశ్, జనార్దన్‌తో కలిసి ఎంజీబీఎస్‌లోని అన్ని ప్లాట్ ఫారాలతో పాటు సీసీటీవీ గది, కమాండ్ కంట్రోల్, ఔట్ పోస్టు, పారిల్ కార్యాలయాలు, వెయింటింగ్ హాల్, ప్రయాణికుల బ్యాగులను తనిఖీ చేశారు. అనంతరం డీసీపీ మాట్లాడుతూ.. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ముందస్తు తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తమ ప్రాంతాల్లో ఎవరైనా అనుమానాస్పదంగా కనిపించినా, వస్తువులు కనిపించినా వెంటనే 100 నంబర్‌కు కాల్‌చేసి సమాచారం ఇవ్వాలని డీసీపీ ఈ సందర్భంగా ప్రజలను కోరారు.

నేడు ఉపాధి కార్యాలయంలో జాబ్‌మేళా

సిటీబ్యూరో, ఆగస్టు 13 (నమస్తే తెలంగాణ): నిరుద్యోగ యువత కోసం ఆసిఫ్‌నగర్‌లోని ఉపాధి కార్యాలయంలో బుధవారం జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు జిల్లా ఉపాధికల్పనాధికారి ఎ.వందన మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎస్ఎస్సీ, ఇంటర్, డిగ్రీ అర్హత కలిగిన అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో ఉదయం 10.30 గంటలకు హాజరుకావాలని సూచించారు.

దృష్టి మళ్లించి దోపిడీలు

పిక్ పాకెటింగ్ చేస్తున్న అంతర్రాష్ట్ర మహిళా ముఠా అరెస్టు

వివరాలు వెల్లడిస్తున్న డీసీపీ బాలస్వామి, అడిషనల్ డీసీపీ జి.నర్సయ్య, సుల్తాన్‌బజార్ ఏసీపీ శంకర్, ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసాచారి, డీఐ మధుకుమార్

సుల్తాన్‌బజార్, ఆగస్టు 13: దృష్టి మళ్లించి దోపిడీలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర పిక్ పాకెటింగ్ మహిళా ముఠాను అఫ్జల్‌గంజ్ పోలీసులు అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. మంగళవారం సుల్తాన్‌బజార్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈస్ట్‌జోన్ డీసీపీ డాక్టర్ బాలస్వామి, అడిషనల్ డీసీపీ నర్సయ్య, సుల్తాన్‌బజార్ ఏసీపీ శంకర్, ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసాచారి, డీఐ మధుకుమార్ వివరాలను వెల్లడించారు. మధ్యప్రదేశ్‌కు చెందిన సబానా(22), కుంతి బాయి(32), రెహానా(35), రినో బాయి(35), మందాకిని సిసోడియా(35) ఒక ముఠాగా ఏర్పడ్డారు. సులువుగా డబ్బులు సంపాదించాలని నిర్ణయించుకొని నగరానికి వచ్చి సికింద్రాబాద్‌లోని ఓ హోటల్‌లో ఉన్నారు. ప్రజల దృష్టి మళ్లించి దోపిడీలకు పాల్పడుతున్నారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ఆవరణలో ఓ ఆటోను రూ.రెండు వేలకు బేరం కుదుర్చుకొని తిరుగుతున్నారు. నగరంలోని పలు ప్రాంతాల్లో ఉన్న వ్యాపార సముదాయాలు, షాపింగ్ మాల్‌లోకి ఒకేసారి ఐదుగురు ప్రవేశించి.. అందులో ఇద్దరు కొనుగోలు చేస్తున్నట్టు నటిస్తూ మిగిలిన మగ్గురు అక్కడ ఉన్న వస్తువులను తస్కరిస్తారు. అదేవిధంగా.. రోల్డ్ గోల్డ్‌ను అసలు బంగారంగా నమ్మించి దోచుకుంటున్నారు. ఇదిలా ఉండగా.. యూఎస్‌కు చెందిన ఎన్ఆర్ఐ మహిళ సుల్తాన్‌బజార్‌లోని ఓ వస్త్ర దుకాణంలో దుస్తులను కొనుగోలు చేసేందుకు వచ్చింది. ఎన్ఆర్ఐ బ్యాగులోని పర్సును ఈ ముఠా సభ్యులు కొట్టేశారు. ఆ పర్సులో బాధితురాలి యూఎస్ఏకు చెందిన గ్రీన్ కార్డు, రూ.16 వేల నగదు, డీఎల్ క్రెడిట్ కార్డుతో పాటు ఇతర విలువైన పత్రాలు ఉన్నాయి. బాధితురాలు సుల్తాన్‌బజార్ పీఎస్‌లో ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న డీఐ మధుకుమార్, ఎస్ఐ నరేశ్ కుమార్, క్రైం సిబ్బందితో కలిసి సుమారు 220 సీసీటీవీ కెమెరాలను, సుల్తాన్‌బజార్ నుంచి సికింద్రాబాద్ వరకు 31 బస్టాండ్లను పరిశీలించగా.. ఒక ఆటోలో వచ్చిన ఐదుగురు మహిళల ముఠా దోపిడీకి పాల్పడినట్టు గుర్తించారు. సీసీటీవీ కెమెరాల ఆధారంగా ఆటోను గుర్తించారు. ఆటో డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని విచారించగా.. మహిళల ముఠా వివరాలు బయటపడ్డాయి. దీంతో ఆ అంతర్రాష్ట్ర మహిళా ముఠాను అరెస్టు చేసి విచారించగా.. నగరంలోని పలు ప్రాంతాల్లో దృష్టి మళ్లించి పిక్ పాకెటింగ్ నేరాలకు పాల్పడినట్లు అంగీకరించారు. పలు గోల్డ్ షాపుల్లో సేల్స్‌మన్‌లకు నకిలీ బంగారం చూపించి.. అసలు బంగారం దోచుకున్నట్టు తెలిపారు. ఈ గ్యాంగ్ వద్ద నుంచి రూ.2,000 నగదుతో పాటు 35 చీరలు, రోల్డ్‌గోల్డ్ వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. ఎంతో చాకచక్యంతో అంతర్రాష్ట్ర మహిళా ముఠాను అరెస్టు చేసిన సుల్తాన్‌బజార్ క్రైం సిబ్బందిని డీసీపీ, అదనపు డీసీపీ ప్రత్యేకంగా అభినందించారు.

ఘట్‌కేసర్‌లో.. ఎండు గంజాయి పట్టివేత

ఘట్‌కేసర్, ఆగస్టు 13: ఘట్‌కేసర్ ఎక్సైజ్ పోలీసులు మంగళవారం 3.645 కిలోల ఎండు గంజాయిని పట్టుకున్నారు. నాగారం మున్సిపాలిటీ పరిధిలోని రాంపల్లి చౌరస్తా వద్ద పల్సర్ ద్విచక్రవాహనంపై రమేశ్ (42) 3.645 కిలోల ఎండు గంజాయిని తీసుకువెళ్తుండగా ఎక్సైజ్ పోలీసులు పక్కా సమాచారంతో పట్టుకున్నారు. నిందితుడి వద్ద నుంచి ఒక సెల్‌ఫోన్, ద్విచక్రవాహనం స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ పోలీసులు తెలిపారు. ఘట్‌కేసర్ పరిసర ప్రాంతాల్లో విక్రయించేందుకు గంజాయిని తీసుకొచ్చినట్టు విచారణలో నిందితుడు ఒప్పుకున్నాడని పోలీసులు తెలిపారు.

ఎల్బీనగర్‌లో.. గుర్తు తెలియని వ్యక్తి మృతి

మన్సూరాబాద్, ఆగస్టు 13: ఎల్బీనగర్ పీఎస్ పరిధిలో గుర్తు తెలియని ఓ వ్యక్తి మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం.. ఎల్బీనగర్, సాగర్ రింగ్ రోడ్డు నుంచి చింతలకుంట వెళ్లే మార్గంలోని భారత్ పెట్రోల్ బంక్ వద్ద గుర్తు తెలియని ఓ వ్యక్తి (55) అపస్మారక స్థితిలో పడి ఉన్నాడంటూ బాటసారులు పోలీసులకు సమాచారమిచ్చారు. అక్కడికి చేరుకున్న కానిస్టేబుల్ శివకుమార్ పరిశీలించి.. అతడు మృతి చెందినట్టు గుర్తించాడు. మృతదేహాన్ని ఉస్మానియా మార్చురీకి తరలించారు. మృతుడి సంబంధీకులు ఎవరైనా ఉంటే ఎల్బీనగర్ పీఎస్‌లో సంప్రదించాలని పోలీసులు సూచించారు.

చిన్నారుల ఉచిత ఆపరేషన్లకు సమాచారమివ్వండి

జగద్గిరిగుట్ట, ఆగస్టు 13: పేదరికంలో ఉన్న చిన్నారులకు ఉచిత శస్త్ర చికిత్స కోసం సమాచారమివ్వాలని జగద్గిరిగుట్ట ఇన్‌స్పెక్టర్ క్రాంతికుమార్ కోరారు. సైబరాబాద్ పోలీసులు, ఆకార్ ఆశ ఆస్పత్రి ఆధ్వర్యంలో శరీర వైకల్య ఆపరేషన్లు నిర్వహిస్తున్నారు. పుట్టుకతో అంగవైకల్యం, కాలిన గాయాలు, కణితులు, గ్రహణం మొర్రి వంటి దీర్ఘకాల సమస్యలకు చికిత్స అందిస్తారు. జగద్గిరిగుట్ట పోలీస్‌స్టేషన్‌లో నేరుగా, ఇన్‌స్పెక్టర్ 9490617157, ఎస్ఐ శంకర్ 87125 68311, హెడ్ కానిస్టేబుల్ బ్రహ్మచారి 98499 77622 నంబర్‌కు సమాచారమివ్వాలని కోరారు. కాలనీల సంక్షేమ సంఘాలు, పాఠశాలల యాజమాన్యాలు, యువజన సంఘాలు, స్థానికులు శస్త్ర చికిత్స అవసరమైన బాధిత చిన్నారుల సమాచారం ఇవ్వాలని సూచించారు.

తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్సెస్ ఫెలోగా డాక్టర్ సయీదా అజీముున్నీసా

ఉస్మానియా యూనివర్సిటీ, ఆగస్టు 13: తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్సెస్ (టీఏఎస్) ఫెలోగా ఉస్మానియా యూనివర్సిటీ ఎన్విరాన్‌మెంటల్ సైన్స్ అధ్యాపకురాలు డాక్టర్ సయీదా అజీముున్నీసా ఎంపికయ్యారు. ఎన్‌జీఆర్ఐలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో టీఏఎస్ అధ్యక్షుడు డాక్టర్ సీహెచ్.మోహన్‌రావు ఆమెకు సర్టిఫికెట్‌ను అందజేశారు. అజీముున్నీసా ప్రస్తుతం ఎన్విరాన్‌మెంటల్ సైన్స్ విభాగం బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. ఓయూ మైనారిటీ సెల్ డైరెక్టర్‌గా, మహాలఖాబాయి చందా సెంటర్ ఫర్ ఉమెన్స్ స్టడీస్ డైరెక్టర్‌గా కూడా ఆమె బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఈ సందర్భంగా ఆమెను పలువురు అధికారులు, అధ్యాపకులు అభినందించారు.

నిజాం గర్ల్స్ హాస్టల్‌ను విద్యార్థినులకే కేటాయించాలి

ప్లకార్డులతో నిరసన తెలిపిన యూజీ విద్యార్థినులు

సుల్తాన్‌బజార్, ఆగస్టు 13: నిజాం కళాశాలలోని గర్ల్స్ హాస్టల్‌ను పూర్తిస్థాయిలో యూజీ విద్యార్థినులకే కేటాయిస్తామని, రెండు రోజుల్లో సర్క్యులర్ జారీ చేస్తామని ఎంఎల్‌సీ బల్మూరి వెంకట్, కళాశాల ప్రిన్సిపాల్ ఇచ్చిన హామీని విస్మరించడం ఎంత వరకు సమంజసమని యూజీ విద్యార్థినులు ప్రశ్నించారు. తాత్కాలికంగా నిలిపివేసిన నిరసనలను తిరిగి మంగళవారం కళాశాల యూజీ విద్యార్థినులు చింతచెట్టు వద్ద చేపట్టారు. హాస్టల్‌ను పూర్తిగా యూజీ విద్యార్థినులకే కేటాయించాలని కోరుతూ వరుసగా ఐదు రోజులుగా నిరసనలు తెలుపుతున్న తమ వద్దకు ఎంఎల్‌సీ బల్మూరి వెంకట్, ప్రిన్సిపాల్ వచ్చారని విద్యార్థినులు తెలిపారు. యూజీలకే వంద శాతం హాస్టల్‌ను కేటాయిస్తూ రెండు రోజుల్లో సర్క్యులర్ జారీ చేస్తామని హామీ ఇచ్చి విస్మరించారని, దీంతో తిరిగి నిరసనలు చేపట్టామని తెలిపారు. వంద శాతం యూజీ విద్యార్థినులకే హాస్టల్ కేటాయిస్తామని సర్క్యులర్ జారీ చేసే వరకు తమ పోరాటం ఆగదని విద్యార్థినులు చింతచెట్టు వద్ద బైఠాయించారు.

నిందితులు ఉన్న ఇంటి చుట్టూ పోలీసుల పహారా

రియాజ్ హత్యకు మేడిపల్లిలో ప్లాన్

- రౌడీషీటర్ హంతకులకు 15 రోజులుగా ఆశ్రయమిచ్చిన ఓ వ్యక్తి
- ఆ ఇంటి వద్ద పోలీసుల పహారా
- ఏడుగురు నిందితుల అరెస్టు

యాచారం, ఆగస్టు 13: ఇటీవల బాలాపూర్‌లో రౌడీషీటర్ రియాజ్ హత్యకు గురయ్యాడు. అతడిని హత్య చేసిన నిందితులకు యాచారం మండలంలోని మేడిపల్లి గ్రామంలో ఓ వ్యక్తి ఆశ్రయమిచ్చాడు. ఆ నిందితులు గత 15 రోజులుగా మేడిపల్లిలోనే ఆ కుటుంబ సభ్యులతో కలిసి ఉన్నట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. రియాజ్‌ను ఎలా హత్య చేయాలో ఇక్కడే ప్లాన్ సిద్ధం చేసుకున్నారు. ఇక్కడి నుంచే బాలాపూర్‌కు వెళ్లి రియాజ్‌ను హత్య చేసి, తిరిగి వచ్చినట్లు సమాచారం. కాగా, నిందితులు ఉన్న ఇంటిని మంగళవారం ఉదయమే పోలీసులు తమ ఆధీనంలోకి తీసుకున్నారు. రియాజ్‌ను హత్య చేసిన నిందితులు సోమవారం మేడిపల్లి నుంచి నాగార్జునసాగర్, అక్కడి నుంచి విజయవాడకు వెళ్లినట్లు తెలుసుకున్న పోలీసులు.. విజయవాడలో ఏడుగురు నిందితులను అదుపులోకి తీసుకుని మేడిపల్లిలో వారు ఉన్న ఇంటికి తీసుకొచ్చారు. బాలాపూర్ పోలీసులు హైదరాబాద్‌గ్రీన్ ఫార్మాసిటీ సీఐ నరసింహారావు సహకారంతో ఆ నిందితులను ఉదయం నుంచి సాయంత్రం వరకు విచారించారు. రియాజ్‌ను హత్య చేసేందుకు వాడిన కత్తి, తుపాకీ తదితర మారణాయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మేడిపల్లి శివారులోని ఓ చెరువులో నిందితులు పడేసిన రక్తపు మరకలతో కూడిన బట్టలు, ఇతర సామగ్రినీ పోలీసులు స్వాధీనం చేసుకుని, నిందితులను రాచకొండ పోలీస్ కమిషనరేట్‌కు తరలించినట్లు సమాచారం. ఈ కేసు పూర్తి వివరాలను మీడియా సమావేశంలో వెల్లడించనున్నట్లు పోలీసులు తెలిపారు.

ఉత్క్రిస్ట్ ధ్రువీకరణ పత్రాన్ని అందుకుంటున్న నిమ్స్‌మే డైరెక్టర్ జనరల్ డాక్టర్ గ్లోరి స్వరూప

పౌర సేవల శిక్షణలో ఉన్నత ప్రమాణాలు

నిమ్స్‌మే కు 'ఉత్క్రిస్ట్' గుర్తింపు

జూబ్లీహిల్స్, ఆగస్టు13: యూసుఫ్‌గూడ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఫర్ మైక్రోస్కాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ (నిమ్స్‌మే)కు జాతీయ పౌరసేవల శిక్షణలో ఉన్నతమైన నాణ్యతా ప్రమాణాలు పాటిస్తున్న సంస్థగా గుర్తింపు లభించింది. భారత ప్రభుత్వ కెపాసిటీ బిల్డింగ్ కమిషన్ చేపట్టిన తనిఖీల్లో నిమ్స్‌మే ఈ అత్యున్నత ప్రమాణాలు పాటించే 'ఉత్క్రిస్ట్' స్థాయి సంస్థగా ధ్రువీకరించబడింది. ఈ సంస్థ సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధికై ఇస్తున్న శిక్షణలో పాటిస్తున్న అత్యున్నత నాణ్యతా ప్రమాణాలు గుర్తించిన కెపాసిటీ బిల్డింగ్ కమిషన్ బృందం ఈ సంస్థకు త్రీ స్టార్ రేటింగ్ సర్టిఫికెట్ ప్రకటించింది. ఈ నెల 12న ఢిల్లీలోని విజ్ఞాన భవన్‌లో జరిగిన జాతీయ పౌర సేవల సంస్థల సమ్మేళన కార్యక్రమంలో కేంద్ర శాస్త్ర సాంకేతిక మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ చేతుల మీదుగా నిమ్స్‌మే డైరెక్టర్ జనరల్ డాక్టర్ గ్లోరి స్వరూప 'ఉత్క్రిస్ట్' ధ్రువీకరణ పత్రాన్ని అందుకున్నారు. గత 6 దశాబ్దాలుగా నిమ్స్‌మే సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి విస్తరణలో భాగంగా జాతీయ, అంతర్జాతీయ ప్రభుత్వ అధికారులు, సాంకేతిక విద్యా సంస్థలు, పారిశ్రామికవేత్తలతో పాటు ఇతర పౌర సేవలకు ఇస్తున్న శిక్షణలో రాజీలేని నాణ్యతా ప్రమాణాలు పాటిస్తున్నందువల్లే ఈ ఉన్నతమైన 'ఉత్క్రిస్ట్' గుర్తింపు లభించిందని నిమ్స్‌మే డీజీ గ్లోరి స్వరూప వెల్లడించారు.

ఢిల్లీ నుంచి మంగళవారం మధ్యాహ్నం వందేభారత్ రైల్లో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు చేరుకున్న ఎంఆర్‌పీఎస్ అధినేత మంద కృష్ణ మాదిగకు పూల వర్షాన్ని కురిపిస్తూ.. డప్పు చప్పుళ్ల మధ్య ఏపీ, తెలంగాణలోని అన్ని జిల్లాల ఎంఆర్‌పీఎస్ నాయకులు, కార్యకర్తలు, దళిత సంఘాల నేతలు ఘన స్వాగతం పలికారు. మంద కృష్ణ మాదిగతో మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు కూడా ఉన్నారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ నియోజకవర్గానికి చెందిన నాయకులు, హైదరాబాద్ జిల్లా అధికార ప్రతినిధి రొట్టెల సునీల్, ఏఎల్ ఆనంద్, ఎంఆర్‌పీఎస్ నాయకులు సాయి, కొంపల్లి విజయ్, నల్ల రాజు, రోషన్, ప్రవీణ్, సాయి కిరణ్, శత్రు, శేఖర్, అశోక్, వినోద్, అజయ్ తదితరులు పాల్గొన్నారు. - మారేడ్‌పల్లి, ఆగస్టు 13

కూకట్‌పల్లి జోన్‌లో అక్రమ నిర్మాణాలను సీజ్ చేస్తున్న జీహెచ్ఎంసీ అధికారులు

కూకట్‌పల్లి జోన్‌లో 3 భవనాలు సీజ్

జడ్సీ అపూర్వ చౌహాన్

కేపీహెచ్‌బీ కాలనీ, ఆగస్టు 13: కూకట్‌పల్లి జోన్ పరిధిలో మూడు అక్రమ నిర్మాణాలను సీజ్ చేశామని, ప్రభుత్వ భూమి, చెరువు బఫర్ జోన్, నాలాల్లో నిర్మాణాలు చేపడితే చట్టరీత్యా చర్యలు తప్పవని జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ తెలిపారు. మంగళవారం కుత్బుల్లాపూర్ సర్కిల్‌లోని సుభాష్‌నగర్ కోల్‌నాలా బఫర్‌జోన్‌లో ప్లాట్ నంబర్ 47లో నిర్మాణం, గాజులరామారం సర్కిల్‌లోని కైసర్‌నగర్‌లోని సర్వే నంబర్ 329లోని ప్లాట్ నంబర్ 1-113/1/20 ప్రభుత్వ భూమిలో నిర్మాణం, అల్వాల్ సర్కిల్ చిన్నరాయుడు చెరువు బఫర్‌జోన్‌లోని నిర్మాణాలను సీజ్ చేసినట్లు తెలిపారు. అలాగే, ఆగస్టు 9న సీల్ చేసిన భవనంలో నిర్మాణం చేపట్టే వ్యక్తిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని తెలిపారు. షోకాజ్ నోటీసులు అందుకున్న తర్వాత అనధికారికంగా నిర్మాణ పనులు కొనసాగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

మణికొండ పాత గ్రామంలో అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తున్న సిబ్బంది

మణికొండలో అక్రమ నిర్మాణాలు కూల్చివేత

మణికొండ, ఆగస్టు 13: మణికొండ మున్సిపాలిటీలో పుట్టగొడుగుల్లా వెలుస్తున్న అక్రమ నిర్మాణాలపై టౌన్‌ప్లానింగ్ అధికారులు మంగళవారం కూల్చివేతలు చేపట్టారు. మున్సిపాలిటీ పరిధిలోని భాగ్యలక్ష్మీకాలనీ, మణికొండ పాత గ్రామంలో రెండు చోట్ల అక్రమ నిర్మాణాలను కూల్చివేసినట్లు టౌన్‌ప్లానింగ్ అధికారి సంతోష్‌సింగ్ తెలిపారు. అక్రమ నిర్మాణాలను గుర్తించి నోటీసులు జారీ చేసినా పనులు చేస్తున్నారని, దీంతో కూల్చివేతలు చేపట్టామన్నారు. ఎన్నిసార్లు చెప్పినా మొండిగా కొంత మంది బిల్డర్లు అక్రమ నిర్మాణాలను కొనసాగిస్తున్నారని, అలాంటి వారిని గుర్తించి క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని టౌన్‌ప్లానింగ్ అధికారి సంతోష్‌సింగ్ తెలిపారు.

కారు ఢీకొని విద్యార్థి మృతి

నేరేడ్‌మెట్, ఆగస్టు 13: రోడ్డు ప్రమాదంలో ఓ విద్యార్థి మృతి చెందాడు. ఈ ఘటన నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. అంతయ్య కాలనీకి చెందిన సబ్బయ్య కుమారుడు కార్తిక్(14) జేజేనగర్‌లోని ఓ ప్రైవేటు స్కూల్‌లో తొమ్మిదవ తరగతి చదువుతున్నాడు. మంగళవారం సాయంత్రం నడుచుకుంటూ వెళ్తున్న కార్తిక్‌ను వేగంగా వచ్చిన కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బాలుడు తీవ్ర గాయాలతో ఘటనా స్థలంలోనే మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం గాంధీ ఆస్పత్రి మార్చురీకి తరలించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ASTROLOGY

★Know Urs Past, Present, Future/Studies/Job in Aboroad Place, Political Life, Legal Matters, Marriage Time, Health, Simple Remedies, Gem Stones Warranty. Contact: G.Ravi - 9885498275. NT-336658

BUSINESS OFFER

★మంచి రన్నింగ్‌లో ఉన్న Biscuits Chikki హోల్‌సేల్ బిజినెస్ చేయడానికి Investment Partner కావలెను. 8106734546. NT-331717

PACKERS & MOVERS

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-325893

TOURS & TRAVELS

★మహదేవ టూర్స్: 20/07 - చార్‌ధామ్ 14 క్షేత్రాలు రూ. 30 వేలు; 02/09 - కార్తీకంలో కాశీ 14 క్షేత్రాలు స్లీపర్ బస్ యాత్ర రూ. 25 వేలు; 25/09 - రామేశ్వరం 22 క్షేత్రాలు రూ. 18,500/-. Ph: 9908844377. NT-332607

OLD AGE HOME

★వృద్ధులు, Rtd. ఎంప్లాయీస్ విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి, 24/7 మెడికల్ సర్వీస్. ఉప్పల్ మరియు ECIL-కీసర రోడ్, చీర్యాల 'X' రోడ్, భోజన వసతితో. ఫోన్: 7981467036, 9391039990, 9515474083. NT-331709

PLOT FOR SALE

★క్లియర్ టైటిల్ కలిగిన HMDA & DTCP & RERA అప్రూవ్డ్ కలిగిన ప్లాట్స్ & రిసార్ట్ ప్లాట్స్ కొనుగోలు కస్టమర్స్ గారికి ఇదే మా ఆహ్వానం. 7981217883. NT-339538

★75 ఎకరాల గ్రేటర్ కమ్యూనిటీ బిగ్ వెంచర్ నియర్ ఆలేరు యాదాద్రి, రిసార్ట్స్, కాటేజెస్, క్లబ్‌హౌస్, స్విమ్మింగ్‌పూల్, ఎమినిటీస్ ఫ్రీ. Per Sq.yd. 5,000/-మాత్రమే. సంప్ర: 6304274859. NT-339543

★కలీంనగర్ హైవే ఫేస్ ఫేసింగ్‌కి DTCP ఓపెన్ ప్లాట్స్ బెంగళూర్ హైవేకి అతి దగ్గరలో అతి తక్కువ ధరలకే ప్లాట్స్ అమ్మబడును, బ్యాంకు లోన్ Available, Ph: 8885731233, 9948033142. NT-326216

PLOT FOR SALE

★కొండమడుగు నాగినేనిపల్లి విలేజ్ ఎయిమ్స్ నుండి 5 మినిట్స్ జర్నీలో 100 ఫీట్ రోడ్‌కి ఫార్మ్‌ల్యాండ్ & కాటేజెస్ per మంత్ 8 వేలు రెంటల్ ఇన్‌కమ్. 121 Sq.yds., 242 Sq. yds. (మార్కెటింగ్ పర్సన్స్ కావలెను) సంప్రదించండి: 8106173322, 8367482483. NT-339539

★కేవలం 9,999/- రూ. EMIతో ప్లాట్లు మీ సొంతం చేసుకోండి. ప్రతినెల 10 ప్లాట్లు 10 కస్టమర్స్‌కి బహుమతిగా ఇవ్వబడును. స్విమ్మింగ్‌పూల్, చిల్డ్రన్స్ పార్క్, ఫ్రీ రిసార్ట్. ఫోన్: 9128245456. NT-325789

★TCS ఆదిభట్ల, బొంగులూరు, కొంగర, తుక్కుగూడ ఏరియాలలో ప్లాట్లు, ల్యాండ్స్ కొనబడును, అమ్మబడును. TCS దగ్గరలో రెంటల్ హాస్టల్ బిల్డింగులు అమ్మబడును. డెవలప్‌మెంట్ సైట్లు కావలెను. SLN Realtors & డెవలపర్స్. Ph: 7569805677. NT-327662

★షాద్‌నగర్ @ కేశంపేట్‌లో DTCP లేఔట్‌లో, పుల్ డెవలప్‌మెంట్స్‌తో 40 EMI పద్ధతిలో 75 గజాల ఓపెన్ ప్లాట్స్ కలవు. నెలకు 10 వేలు మాత్రమే. డైరెక్ట్ కంపెనీ ఆఫర్. సైట్ విజిట్ కొరకు: 9949695027. NT-331722

REAL ESTATE

★శ్రీనివాస కన్‌స్ట్రక్షన్: నాణ్యమైన మెటీరియల్, అతి తక్కువ ధరలో (1,699- Sq.ft. నుండి ప్రారంభం)తో మీ ఇల్లు కట్టి ఇవ్వబడును. 9346520118. NT-331710

WANTED

jobs Apply Now!

★స్త్రీ/పురుషులు సెక్యూరిటీ గార్డ్స్, ASO, Qly: 10th-డిగ్రీ, 8 గంటలు, జీతం: 25 to 35 వేలు, Ex సర్వీస్‌మెన్ 8 గంటలు, జీతం: 30 వేలు, హౌస్‌కీపింగ్ 12 వేలు-15 వేలు All ఏరియాస్. Ph: 9030121804. NT-339549

CHANGE OF NAME

★I, BAJI HUSSAIN SUNDARAGIRI, S/o. Khasim Sundaragiri, R/o. 306, A Block, Hall Mark Silvanus, Road No. 1, Alkapoor Township, Neknampur, K.V. Rangareddy, Telangana-500 089 have Changed the Name of My Minor Son SUNDARAGIRI MOHAMMED REHAAN, Aged 14 years and he shall hereafter be known SHAIK MOHAMMED REHAAN. NT-331664

★I, HASEEBUDDIN, S/o. Hasnuddin, H.No. 3-6-110/B/6, Himayathnagar, Hyderabad-500 029 have Changed My Name as MOHAMMED HASEEBUDDIN. NT-98186

★I, THUMMATI JYOTHI, W/o. Kranth